telugurekhamedia.com

TELUGU REKHA TELUGU DAILY

# తెలుగు రేఖ

సంపుటి : 02   సంచిక : 176   పేజీలు : 4   వెల : రూ. 2.00

తెలుగు దినపత్రిక

గురువారం 15 అక్టోబర్ 2026   తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్   RNI No.TELTEL/2010/31853

## బెజవాడ దుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

- నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు
- ఆలయంలో వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్న రాష్ట్రపతి
- దర్శనం కోసం వేచి ఉన్న భక్తులను ఆప్యాయంగా పలకరించిన ముర్ము



రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గ

2



## తెలంగాణలో పెట్టుబడులకు పూర్తి భరోసా - ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

- తెలంగాణలో ప్రభుత్వ విధానాలు స్థిరంగా కొనసాగుతాయి.. పెట్టుబడులు సురక్షితం
- రాబోయే రోజుల్లో తయారీ రంగం విస్తరణపై ప్రత్యేక దృష్టి
- ప్రపంచంలోని అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో తెలంగాణ పోటీ పడుతోంది
- తెలంగాణతో వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, పరిశోధన రంగాల్లో భాగస్వామ్యానికి బ్రిటన్ ప్రతినిధుల ఆసక్తి
- డిసెంబర్ 7 నుంచి 9 వరకు జరిగే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు బ్రిటన్ పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం



తెలంగాణలో పెట్టుబడులకు పూర్తి భద్రత ఉంటుందని, ప్రభుత్వ విధానాల్లో స్థిరత్వం కొనసాగుతుందని ముఖ్యమంత్రి శ ఎ. రేవంత్ రెడ్డి బ్రిటన్ వ్యాపార, పారిశ్రామిక ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం, నైపుణ్యం కలిగిన మానవ వనరులు రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయని తెలిపారు.

2

## యువత, మహిళలకు పారిశ్రామిక రంగంలో ప్రాధాన్యం

- 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- స్టార్టప్‌లు, కొత్త పరిశ్రమల ఏర్పాటుకు యువత ముందుకు రావాలి
- ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య తయారీ పరిశ్రమలకు ప్రోత్సాహం
- మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ ప్రోత్సాహం
- తెలంగాణలో పెట్టుబడులు పెట్టి అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ - 2026 ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి







హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రాన్ని అత్యుత్తమ పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దడంలో యువత, మహిళలకు తగిన ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. యువ పారిశ్రామికవేత్తలు స్టార్టప్‌లు, కొత్త పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చి, తెలంగాణ రైజింగ్ – 2047 లక్ష్యాల సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ – 2026 ప్రారంభోత్సవంలో ఆయన ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న ఆర్థిక, పారిశ్రామిక మార్పులు, నూతన విధానాలు, చట్టాలపై యువతకు అవగాహన కల్పించడంలో పారిశ్రామిక సంఘాలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించే సదస్సులు కీలక పాత్ర పోషిస్తాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వివిధ రంగాల నిపుణులతో ఒకే వేదికపై సమావేశమై వారి అనుభవాలు, ఆలోచనల నుంచి యువత నేర్చుకోవచ్చన్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు పారిశ్రామిక, రాజకీయ, న్యాయ, సినీ రంగాల్లో సాధించిన విజయాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయడం ద్వారా యువతకు స్ఫూర్తినివ్వవచ్చని చెప్పారు. భారతదేశానికి 2047 సంవత్సరం అత్యంత కీలకమని, స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే నాటికి దేశం సాధించిన ప్రగతిని సమీక్షించుకోవడంతోపాటు భవిష్యత్ లక్ష్యాల సాధనకు

2

## రైతుల పంటలు చేతికొచ్చే వరకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి

అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

ఎల్‌నినో ప్రభావాన్ని కోవిడ్ తరహా విపత్తుగా పరిగణించాలి

తాగునీరు, పశుగ్రాసం కొరత రాకుండా చర్యలు



హైదరాబాద్: రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతుల పంటలు ఎండిపోకుండా రేయింబవళ్లు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పంటలు చేతికొచ్చే వరకు ఎలాంటి విద్యుత్ కోతలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. రాబోయే 20 రోజులు పంటలకు అత్యంత కీలకమని, విద్యుత్ కొరత కారణంగా రైతులు నష్టపోకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయానికి విద్యుత్ డిమాండ్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, అందుకు అనుగుణంగా సరఫరాను పెంచాలని ఆదేశించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, విద్యుత్ ఉత్పత్తి, తాగునీటి సరఫరాపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలవారీగా పరిస్థితులను అధికారులు వివరించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని పలుమార్లు ఆదేశించినప్పటికీ పరిస్థితిలో మార్పు ఎందుకు రావడం లేదని అధికారులను ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో విద్యుత్ కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నప్పుడు ఉత్పత్తి పెంపునకు చర్యలు ఎందుకు తీసుకోవడం

2

## ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ లబ్ధి

- మూడేళ్లలో రూ.1,64,431 కోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమ
- రహదారుల నిర్మాణానికి రూ.90 వేల కోట్లు..
- జిల్లా వనరుల ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలు
- చ్ఛంపేటను ప్రధాన జంక్షన్‌గా తీర్చిదిద్దుతాం
- అచ్చంపేట నియోజకవర్గంలో 74. 82 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన భట్టి విక్రమార్క



అచ్చంపేట అక్టోబర్ 14 : అచ్చంపేట నియోజకవర్గంలో 74.82 కోట్ల వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మన్ననూరులో 220/33 కెవి సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల నిర్మాణానికి రూ. 90 వేల కోట్లు కేటాయించామని, జిల్లాల్లో అందుబాటులో ఉన్న సహజ వనరులు, నదులు, ఖనిజ సంపద, మానవ వనరుల ఆధారంగా ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి ముందుకు సాగుతామని చెప్పారు. అచ్చంపేట ప్రాంతాన్ని ప్రధాన రవాణా కూడలిగా అభివృద్ధి చేయడంతోపాటు, పర్యాటక రంగం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ ఫలాలు

రాష్ట్రంలో కోటి 15 లక్షల కుటుంబాలు ఉండగా, కోటి ఆరు లక్షల కుటుంబాలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనాలు అందుతున్నాయని భట్టి విక్రమార్క వివరించారు. పేదల ఆహార భద్రతకు ప్రాధాన్యమిస్తూ ప్రతి వ్యక్తికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో కిలో సన్నబియ్యం ధర

2

## కమిషన్ల కోసమే సింగరేణిని దోచుకుంటున్నారు:

వాటాలు తేలకపోవడం వల్లే నైని టెండర్లు రద్దు చేశారని విమర్శ

సైట్ విజిట్ సర్టిఫికెట్ పేరుతో రూ.10,000 కోట్ల కుంభకోణం జరిగిందన్న కేటీఆర్

సింగరేణి అక్రమాలపై ఆధారాలతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాశామని వెల్లడి



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల కోసం సింగరేణి సంస్థను పంచుకొని దోచుకుంటోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావు (కేటీఆర్) ఆరోపించారు. సింగరేణిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం శ్రద్ధ లేదని, ఆయన పాలనలో సంస్థ భ్రష్టుపట్టిపోతోందని విమర్శించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో అక్టోబర్ 14న

3

## అధికార పక్షమైనా.. ప్రతిపక్షమైనా

సంక్షేమ పథకాలలో కాని, అభివృద్ధిలో కాని మా ప్రభుత్వానికి వివక్ష లేదు



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పోచారంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో సహచర మంత్రి శ్రీధర్ బాబు , స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారుల చేతుల మీదుగా భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. హైదరాబాద్ మహానగర పరిధిలో భూముల విలువ వందల కోట్లు ఎకరం ఉన్నప్పటికీ, పేదలు నివసించే ప్రాంతాల్లోనే వారికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో

2

## కాప్రా చెరువు అభివృద్ధిలో హైడ్రా

- వలస పక్షులకు ఆవాసంగా మార్చేందుకు చర్యలు
- స్వచ్ఛందంగా చెరువు అభివృద్ధికి భూములిచ్చిన రైతులు
- రూ.35 కోట్లతో కాప్రా చెరువు పునరుద్ధరణ పనులు



కాప్రా చెరువు మళ్లీ కళకళలాడేలా.. పునరుద్ధరణ పనులను హైడ్రా శరవేగంగా చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం గుర్తించిన వెట్‌ల్యాండ్స్‌లో ఒకటిగా విరాజిల్లి.. వలస పక్షులకు ఆవాసంగా ఉండే ఈ చెరువుకు పూర్వ వైభవం తెచ్చేలా హైడ్రా ప్రయత్నాలు ముమ్మరం చేసింది. సకల జీవకోటికీ ప్రాణాధరంగా.. జీవ వైవిధ్యం పెంపొందించేలా హైడ్రా పనులు సాగుతున్నాయి. 112 ఎకరాల మేర విస్తరించిన చెరువులో రైతులకు చెందిన భూములున్నాయి. హైడ్రా చెరువుల అభివృద్ధిని చూసిన స్థానిక రైతులు స్వచ్ఛందంగా

2

## జనసేనలో చేరిన వంగవీటి రాధా.. విజయవాడ మేయర్ రేసులో ఉంటారా?

- కండువా కప్పి ఆహ్వానించిన పవన్ కల్యాణ్
- విజయవాడ మేయర్ రేసులో రాధా పేరు
- జనసేనలో చేరిన తిరుపతికి చెందిన ప్రణీత్ ప్రమోద్
- విజయవాడలో 35 డివిజన్లు జనసేన కోరుతున్నట్లు సమాచారం
- కూటమి సీట్ల సర్దుబాటుపై కొనసాగుతున్న చర్చలు



మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ జనసేన పార్టీలో చేరారు. బుధవారం అమరావతిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తిరుపతికి చెందిన ప్రణీత్ ప్రమోద్ కూడా జనసేనలో చేరారు. ఈ పరిణామంతో విజయవాడ మేయర్ అభ్యర్థిగా రాధాకృష్ణ పేరు తెరపైకి వచ్చింది.

2

## ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల.. మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు

- తొలి దశ నవంబర్ 26న పోలింగ్, ● మూడో దశ డిసెంబర్ 2న ఎన్నికలు
- మున్సిపల్ ఎన్నికలు ఈ నెల 28న, ● మున్సిపల్ ఫలితాలు ఈ నెల 30న
- ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నవంబర్ 3న

ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా బుధవారం విజయవాడలో ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ

2



## అధికార పక్షమైనా.. ప్రతిపక్షమైనా

ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గత ప్రభుత్వం కట్టిన ఇండ్లు విషయంలో పేద ప్రజల జీవన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కేటాయింపు, నిర్ణయం జరగలేదు..దాని ఫలితంగా మంజూరు అయిన పేదలు ఉపాధి కోల్పోయారు, ఇబ్బందులు పడ్డారు..చివరికి అర్హత ఉన్నప్పటికీ, ఉపాధికి దూరంగా ఉన్నందున వాటిలో ఉండలేక వదిలేసే పరిస్థితులు కూడ ఏర్పడ్డాయి. కాని ఈ ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చే విషయంలో బేషజాలకు పోలేదు..కోట్ల విలువైన భూమి పేదలకు ఎందుకు ఇవ్వాలని ఆలోచన చేయలేదు..వారి ఉపాధి, వారి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ నగరంలో ఎక్కడ ప్రభుత్వ భూమి ఉన్నా కూడ..అది ఎంత విలువైనది అయినా కూడ..పేదలు నివసిస్తున్న ప్రాంతం దగ్గరలోనే వారి ఉపాధికి, వసతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ నిర్మాణం చేసి ఇస్తున్నాం. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా కూకట్ పల్లి నియోజకవర్గంలో మొదటి విడత నిర్మాణానికి శంకుస్థాపన మొదలు , తర్వాత శేరిలింగంపల్లి, నాంపల్లి, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి నియోజకవర్గాలలో లబ్ధిదారుల ఎంపిక ప్రకియ పూర్తి చేసుకుని, ఇప్పటికే గుర్తించిన ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణానికి శంకుస్థాపనలు చేయడం జరిగింది. ఏడాది లోపు ఈ నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇంటి తాలాలు అందించేలా పక్కా ప్రణాళికతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతున్నాం. త్వరలో రెండోవిడత కూడ దరఖాస్తులకు అవకాశం కల్పిస్తాం. ఇందిరమ్మ టవర్స్‌లో ఎంపికైన లబ్ధిదారులకు కేవలం కేటాయింపు పత్రాలు ఇవ్వడమే కాదు, ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తాం. వారి కుటుంబ అవసరాలకు ఈ ఆస్తితో కావాల్సిన రుణాన్ని కూడ తీసుకోవచ్చు. టవర్స్ నిర్మాణం జరిగే సమయంలో లబ్ధిదారులు నేరుగా చూసుకునే అవకాశం కల్పిస్తున్నాం. ఇక గత ప్రభుత్వం అసంపూర్తిగా కట్టిన ఇండ్లను, కేటాయింపు జరిగి ఖాళీగా ఉన్న ఇళ్లను గుర్తించి, సమీప ప్రాంతాల్లోని అర్హులైన పేదలకు నిబంధనల ప్రకారం కేటాయిస్తున్నాం.. కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం సుమారు 440 కోట్ల రూపాయిలు ఖర్చు చేశాం. ఇప్పటికే 90శాతం ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాం. లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూసినపుడు, వారు వేదికల మీద వారి ఆనందాన్ని తెలియజేసినప్పుడు చాల ఆనందంగా ఉంటుంది. పేదింటి కల తీర్చే మంత్రిగా బాధ్యత వహించడం నా అదృష్టం.

## బెజవాడ దుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

అమ్మవారిని దర్శించుకున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న వేళ ఆమె అమ్మవారి సన్నిధికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్యటన కోసం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు కమలేశ్ పాశ్వాన్, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, ఎంపీ వల్లభనేని బాలశౌరి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం ఇంద్రకీలాద్రికి చేరుకున్న రాష్ట్రపతికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాష్ట్ర హోంమంత్రి అనిత, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, ఆలయ ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ ఆమెను ఆలయంలోకి ఆహ్వానించారు. గర్భాలయంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం, వేద పండితులు రాష్ట్రపతికి వేదాశీర్వచనాలు అందించారు. ఆలయ అధికారులు ఆమెకు పట్టువస్త్రాలు, అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులను రాష్ట్రపతి ఆప్యాయంగా పలకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ ఆమె ముందుకు సాగారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల.. మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు

పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమల్లోకి వచ్చింది. తొలి విడతలో భాగంగా 100 పట్టణ స్థానిక సంస్థలకు (ఖూదీ) ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 10 నగర పంచాయతీలు ఉన్నాయి. ఈ నెల 16 నుంచి 18 వరకు నామినేషన్లు స్వీకరించనుండగా, 19న పరిశీలన, 21న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అక్టోబర్ 28న పోలింగ్ నిర్వహించి, 30న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు. రెండో విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 3న పోలింగ్, 5న ఫలితాలు వెల్లడిస్తారు. ఇక మూడో విడతలో గ్రామ పంచాయతీలకు మూడు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తారు. నవంబర్ 26, 29, డిసెంబర్ 2 తేదీల్లో పోలింగ్, లెక్కింపు ప్రక్రియ పూర్తి చేస్తారు. రిజర్వేషన్లపై న్యాయపరమైన చిక్కుముడులు వీడి, ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేయడంతో ఎన్నికల ప్రక్రియకు మార్గం సుగమమైంది.

## జనసేనలో చేరిన వంగవీటి రాధా.. విజయవాడ మేయర్ రేసులో ఉంటారా?

విజయవాడ మేయర్ పదవికి రాధాకృష్ణ పోటీ చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే, మేయర్ సీటును కూటమిలో జనసేనకు కేటాయిస్తారా? అన్నది ఇంకా స్పష్టం కాలేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి రాధాకృష్ణ కృషి చేశారు. వైసీపీ నుంచి బయటకు వచ్చిన తర్వాత టీడీపీతో కలిసి పనిచేస్తూ వచ్చారు. ఇప్పుడు జనసేనలో చేరడంతో ఆయన రాజకీయ భవిష్యత్తుపై ఆసక్తి నెలకొంది. మరోవైపు, స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ప్రకటించారు. మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, జడ్పీ ఛైర్మన్ల పదవులకు రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ప్రభుత్వం ఇప్పటికే గెజిట్‌లు విడుదల చేసింది. ఈ తరుణంలో రాధా చేరికకు ప్రాధాన్యం ఏర్పడింది. స్థానిక ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై కూటమి నేతలు చర్చలు జరుపుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో జనసేన నేతలు నాదెండ్ల మనోహర్, లింగమనేని రమేశ్, హరిప్రసాద్ సమావేశమయ్యారు. విజయవాడలోని 86 డివిజన్లలో 35 స్థానాలు తమకు కేటాయించాలని జనసేన కోరుతున్నట్లు సమాచారం. అయితే, 15 స్థానాలు ఇచ్చేందుకు టీడీపీ సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సీట్ల పంపకాలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.

## కాప్రా చెరువు అభివృద్ధిలో హైడ్రా

ముందుకు వచ్చారు. కాప్రా చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోని 70 ఎకరాలను చెరువు అభివృద్ధికి అప్పగించారు. నేరుగా హైడ్రా కమిషనర్‌ను కలిసి ఈ మేరకు ఆమోద పత్రాన్ని అందజేశారు. అంతే నిబద్ధతతో కాప్రా చెరువును హైడ్రా అభివృద్ధి చేస్తోంది. దాదాపు 60 శాతం చెరువు అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. ఈ చెరువు అభివృద్ధి పనులను చూడడానికి స్థానికులు వస్తున్నారు. ఒకప్పుడు చుట్టుపక్కల ప్రజల జీవనంతో.. పక్షుల కిలకిలరావాలతో మమేకమైన కాప్రా చెరువు హైడ్రా రెండో దశలో అభివృద్ధి చేస్తున్న 14 చెరువుల్లో ఒకటి. 112.80 ఎకరాల ఎఫ్‌టీఎల్ విస్తీర్ణం కలిగిన కాప్రా చెరువు అభివృద్ధికి దాదాపు రూ.35 కోట్లను వెచ్చిస్తున్నారు.

**జీవవైవిధ్యానికి చిరునామా కాప్రా చెరువు**

జీవ వైవిధ్యానికి ప్రతీకగా చరిత్రకెక్కిన కాప్రా చెరువు.. సాధారణ నీటి వనరు మాత్రమే కాదు.. నగర పర్యావరణ సమతుల్యతకు కీలకమైన వెట్‌ల్యాండ్ అని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ఈ వెట్‌ల్యాండ్‌కు ఆస్ట్రేలియా, యూరప్‌తో పాటు ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే 470కుపైగా వలస పక్షులకు ఆవాసంగా కాప్రా చెరువు నిలుస్తోంది. నీటి నిల్వతో పాటు పక్షులు, జలచరాలు, వృక్షజాలానికి అనుకూలమైన సహజ వాతావరణాన్ని అందిస్తున్న ఈ చెరువు జీవవైవిధ్య పరిరక్షణలో కీలకంగా ఉంది. అందువల్ల కాప్రా చెరువు అభివృద్ధి పనుల్లో సుందరీకరణతో పాటు దాని సహజ పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు హైడ్రా ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది. చెరువు అభివృద్ధి అంటే కేవలం అందంగా తీర్చిదిద్దడం మాత్రమే కాదు.. చెరువును భవిష్యత్ తరాలకు భద్రంగా అందించడమే లక్ష్యంగా పనులు జరుగుతున్నాయి.

**ప్రకృతికి పెద్ద పీట వేస్తూ హైడ్రా పనులు..**

భారీ వర్షాల సమయంలో వరదల నివారణ, భూగర్భ జలాల పెంపు, చేపలు, పక్షులు, ఉభయచరాలు, ఇతర జలచరాలకు ఆవాసంగా... జీవవైవిధ్య పరిరక్షణ, నీటిలోని కాలుష్య పదార్థాలు, మలినాలను సహజసిద్ధంగా వడపోతకు అనువుగా పూడిక తొలగింపు, వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ ఇలా వెట్ ల్యాండ్(చిత్తడి నేలల) ప్రాధాన్యతలన్నీ కలగలిపేలా చెరువును హైడ్రా అభివృద్ధి చేస్తోంది. అంతే కాకుండా..ప్రజలందరికీ అన్ని విధాలా ఉపయోగపడేలా.. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, పటిష్టమైన ఫెన్సింగ్, ఇన్‌లెట్, ఔట్‌లెట్ వ్యవస్థల అభివృద్ధి చేస్తోంది. పెద్దమొత్తంలో వరద నీరు నిలిచేలా లోతును పెంచుతున్నారు. ఉదయం వాకింగ్‌కు వచ్చే వారు.. సాయంత్రం చెరువు గాలిని ఆస్వాదించే కుటుంబాలు.. పిల్లలతో ప్రశాంతంగా గడిపే స్థానికులు.. ఇలా కాప్రా చెరువు మళ్లీ ప్రజల జీవితంలో ఒక భాగంగా మారేలా పనులు కొనసాగుతున్నాయి. చెరువు చుట్టూ పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పిస్తున్నారు. చెరువు పరిధి పరిరక్షణతో పాటు భవిష్యత్తులో ఆక్రమణలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఒకవైపు చెరువు పరిరక్షణ.. మరోవైపు వర్షపు నీటిని చెరువులోకి చేర్చేలా మెరుగైన నీటి ప్రవాహ వ్యవస్థ.. ఇంకోవైపు ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణం.. ఈ మూడు లక్ష్యాలతో కాప్రా చెరువు రూపుదిద్దుకుంటోంది.

## ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ లబ్ధి

రూ.60 నుంచి రూ.70 వరకు ఉన్నప్పటికీ, పేదలకు ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు కోటి ఆరు లక్షల కుటుంబాలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. 43 లక్షల కుటుంబాలకు చేయూత పింఛన్లు అందిస్తున్నామని, 71.40 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి ప్రతి సీజన్‌లో రూ.6 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలోని 53 లక్షల కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని తెలిపారు. రైతు భరోసా, పంట రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాల ద్వారా అర్హులైన ప్రజలకు ప్రయోజనాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు సుమారు 76 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించామని చెప్పారు. ఏడు లక్షల మంది పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. కేవలం లిఅచ్చంపేట నియోజకవర్గంలోనే 7,300 ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తూ పేదలకు సొంతింటి కలను నిజం చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామని, వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగిజావ ఇస్తున్నామని చెప్పారు. కళాశాలల్లో చదువుతున్న సుమారు 12 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా రోడ్డున పడకూడదనే ఉద్దేశంతో, నవంబర్ 19న ఇందిరమ్మ జయంతి సందర్భంగా కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా ప్రతి కుటుంబానికీ వర్తించేలా ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని వెల్లడించారు.

***రహదారులకు రూ.90 వేల కోట్లు***

తెలంగాణను సమగ్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో భారీగా మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల నిర్మాణానికి రూ.90 వేల కోట్లు కేటాయించామని చెప్పారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రీజినల్ రింగ్ రోడ్డు, మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, క్లస్టర్ డెవలప్‌మెంట్ వంటి ప్రాజెక్టులపై దృష్టి సారించామని వివరించారు. రాష్ట్ర అభివృద్ధిని హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా ప్రతి జిల్లాలో అందుబాటులో ఉన్న వనరులను గుర్తించి, వాటికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు. నదులు, ఖనిజ సంపద, వ్యవసాయం, పర్యాటకం, మానవ వనరులను సమర్థంగా వినియోగించుకొని జిల్లాలవారీగా ఆర్థిక ప్రగతిని సాధిస్తామని స్పష్టం చేశారు.

***అచ్చంపేట అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం***

అచ్చంపేట నియోజకవర్గంతో తనకు 1980 నుంచి విడదీయలేని అనుబంధం ఉందని భట్టి విక్రమార్క గుర్తు చేసుకున్నారు. తన సోదరుడు స్వర్గీయ మల్లు అనంతరాములు ఈ ప్రాంతం నుంచి పార్లమెంటుకు పోటీ చేసిన రోజుల నుంచి ఇక్కడి గ్రామాలతో తనకు పరిచయం ఉందని చెప్పారు. విద్యార్థిగా ఉన్నప్పటి నుంచి ఈ ప్రాంతంలోని అనేక గ్రామాల్లో పర్యటించానని, ప్రజల సమస్యలను దగ్గరగా చూశానని తెలిపారు. ?గతంలో ఈ ప్రాంత ప్రజలు ప్రధానంగా విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడేవారని, ప్రస్తుతం విద్యుత్ శాఖ తన వద్ద ఉండటంతో సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఇప్పటికే 1,219 కొత్త డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని, 403 కిలోమీటర్ల మేర కొత్త విద్యుత్ పంపిణీ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేశామని, 5 వేల కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని వివరించారు. ఈ పనుల కోసం ఇప్పటికే సుమారు రూ.75 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. భవిష్యత్తులో ప్రజలకు, రైతులకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా మరిన్ని మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. రాబోయే 50 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేశామని వెల్లడించారు.

***ఎకో టూరిజంతో స్థానికులకు ఉపాధి***

అచ్చంపేట ప్రాంతంలో రహదారులు, ఎలివేటెడ్ కారిడార్లు, కృష్ణానదిపై వంతెనలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందుతున్నాయని తెలిపారు. వీటి ద్వారా అచ్చంపేటను ప్రధాన రవాణా కూడలిగా తీర్చిదిద్దే అవకాశం ఉందన్నారు. మన్ననూరు, నల్లమల అటవీ ప్రాంతాలకు ఉన్న సహజ సౌందర్యం, వన్యప్రాణుల సంపదను పర్యాటక అభివృద్ధికి అనుకూలంగా వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక గిరిజన కుటుంబాలు, రైతులు, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. పర్యాటకులు ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు స్థానికంగా వసతి, ఆతిథ్యం, రవాణా, ఇతర సేవల ద్వారా కుటుంబాలకు ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతానికి ఉన్న ప్రత్యేకతలను గుర్తించి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన సహాయ సహకారాలు, నిధులు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు.

***ప్రజల సమస్యలే ప్రభుత్వ ప్రాధాన్యాలు***

గతంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో పర్యటించిన రోజులను భట్టి విక్రమార్క గుర్తు చేసుకున్నారు. 2023 మే 31న లింగాల మండలం అంబటపల్లి నుంచి ప్రారంభమైన పాదయాత్రలో భాగంగా నియోజకవర్గంలోని సుమారు 42 గ్రామాల్లో 130 కిలోమీటర్ల మేర నడిచామని తెలిపారు. ఆ సమయంలో ప్రజలు పెన్షన్లు, గ్యాస్, పోడు భూములు, విద్యుత్ బిల్లులు, సాగునీరు వంటి సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును సందర్శించినప్పుడు పనులు పూర్తి చేసి నీటిని అందిస్తామని హామీ ఇచ్చామని గుర్తు చేశారు. నక్కలగండి ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేయాలనే అంశాన్ని కూడా ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకుంటుందని తెలిపారు. ప్రజల నుంచి తెలుసుకున్న సమస్యలను మరిచిపోకుండా, రాష్ట్ర ఆదాయానికి అనుగుణంగా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

***డిప్యూటీ సీఎం భట్టి సహకారంతో అచ్చంపేటలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం***

***అచ్చంపేట: ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ***

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో అచ్చంపేట నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న లో-వోల్టేజీ, విద్యుత్ సరఫరా అంతరాయాల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గతంలో అచ్చంపేట నియోజకవర్గంలో లో-వోల్టేజీ సమస్యతోపాటు వర్షాలు, ఈదురుగాలులు వీచినప్పుడు విద్యుత్ సరఫరాకు తరచూ అంతరాయం ఏర్పడేదని పేర్కొన్నారు. దీంతో వ్యవసాయ పనులు చేసుకునే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని వివరించారు. ఈ సమస్యలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లగా, విద్యుత్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు అవసరమైన సబ్‌స్టేషన్ల మంజూరుకు సహకరించారని తెలిపారు. నియోజకవర్గంలో 14 కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్లతోపాటు, 220/33 కేవీ, 132/33 కేవీ సామర్థ్యాలతో మరో రెండు సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ విద్యుత్ మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడంతో రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు వీలవుతుందని, లో-వోల్టేజీ సమస్యలు తగ్గడంతోపాటు విద్యుత్ అంతరాయాల నుంచి ఉపశమనం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఏర్పాట్లు రానున్న 5 దశాబ్దాల పాటు నియోజకవర్గ విద్యుత్ అవసరాలకు తోడ్పడతాయని పేర్కొన్నారు. అచ్చంపేట ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధికి, సుమారు 500 ఎకరాల్లో పీపీపీ (ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం) విధానంలో ఎకో టూరిజం ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకరిస్తున్నారని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా పర్యాటక రంగం అభివృద్ధి చెందడంతోపాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగేందుకు వీలుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా అచ్చంపేటలో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయాలన్న తన విజ్ఞప్తికి స్పందించి, కార్యాలయ ఏర్పాటుకు ప్రభుత్వం జీఓ జారీ చేయడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధికి, రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్, నాగర్‌కర్నూల్ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్లు బి చెన్నయ్య, దేవ సహాయం, విద్యుత్ శాఖ డైరెక్టర్ ఆపరేషన్ నరసింహ, గ్రామ సర్పంచ్ మంజుల, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో పెట్టుబడులకు పూర్తి భరోసా

రాబోయే కొన్నేళ్లలో తయారీ రంగాన్ని భారీగా విస్తరించడంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని చెప్పారు. బుధవారం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో బ్రిటన్‌లోని యార్క్‌షైర్ ప్రాంతానికి చెందిన మేయర్ల నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. సౌత్ యార్క్‌షైర్ మేయర్ ఆలివర్ కాపార్డ్, యార్క్ అండ్ నార్త్ యార్క్‌షైర్ మేయర్ డేవిడ్ స్కైత్, వెస్ట్ యార్క్‌షైర్ మేయర్ ట్రేసీ బ్రాబిన్ ఈ బృందానికి నాయకత్వం వహించారు. ఇటీవల భారత్--బ్రిటన్ మధ్య కుదిరిన సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (జజుూా) నేపథ్యంలో తెలంగాణతో వాణిజ్యం, పెట్టుబడులు, ఆవిష్కరణలు, విద్య, సాంస్కృతిక రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశంలో అత్యంత యువ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ అనతికాలంలోనే ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్, రక్షణ, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. తెలంగాణ ఇప్పుడు కేవలం దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా ప్రపంచంలోని అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో పోటీ పడుతోందని చెప్పారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026కు బ్రిటన్ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు హాజరు కావాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళిక 'తెలంగాణ రైజింగ్--2047' గురించి ముఖ్యమంత్రి వివరించారు. 2025 డిసెంబర్‌లో ఆవిష్కరించిన ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ నాలెడ్జ్ పార్ట్‌నర్‌గా కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. అంతర్జాతీయ నాయకులు, ప్రముఖ ఆర్థికవేత్తలు, సాంకేతిక నిపుణులు, పారిశ్రామికవేత్తల సూచనలతో ఈ అభివృద్ధి ప్రణాళిక రూపొందిందని తెలిపారు. కృత్రిమ మేధ (ూ×) విస్తరిస్తున్న నేపథ్యంలో యువతకు ఆధునిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ప్రముఖ కంపెనీల ప్రత్యక్ష భాగస్వామ్యంతో యువతకు శిక్షణ ఇచ్చేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించనున్న భారత్ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను త్వరలో ఆవిష్కరిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. మూసీ నది పునరుజ్జీవం ద్వారా హైదరాబాద్‌లో రివర్‌ఫ్రంట్ ఎకానమీ, నైట్ ఎకానమీని అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ ప్రణాళికను వివరించారు. అంతర్జాతీయంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలోనూ 2025 మే నెలలో హైదరాబాద్‌లో 72వ మిస్ వరల్డ్ పోటీలను విజయవంతంగా నిర్వహించిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈ సందర్భంగా బ్రిటన్ ప్రతినిధులు తెలంగాణతో అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, వైద్య ఆరోగ్యం, డిజిటల్ టెక్నాలజీ, రక్షణ, ఏరోస్పేస్, టెక్నికల్ టెక్స్‌టైల్స్, నైపుణ్యాభివృద్ధి, పరిశోధన రంగాల్లో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. ఈ భాగస్వామ్యాన్ని ప్రత్యక్ష వాణిజ్య ఒప్పందాలు, పెట్టుబడులు, విద్యా సంస్థల మధ్య సహకారంగా మార్చేందుకు త్వరలో మరోసారి తెలంగాణలో పర్యటించాలని భావిస్తున్నట్లు తెలిపారు. సౌత్ యార్క్‌షైర్ మేయర్ ఆలివర్ కాపార్డ్ మాట్లాడుతూ, యార్క్‌షైర్ ప్రాంతంలో వివిధ రంగాలకు చెందిన సుమారు 1.50 లక్షల వ్యాపార సంస్థలు ఉన్నాయని తెలిపారు. దేశంలో అత్యధిక తలసరి జీఎస్‌డీపీ కలిగిన రాష్ట్రంగా తెలంగాణను ప్రస్తావిస్తూ, రెండు ప్రాంతాల ఆర్థిక ప్రయోజనాలు పరస్పరం అనుసంధానమై ఉన్నాయని చెప్పారు. తెలంగాణలోని డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, వ్యాపార విస్తరణ అవకాశాలు ఎంతో ఆకట్టుకున్నాయని ప్రశంసించారు. వెస్ట్ యార్క్‌షైర్ మేయర్ ట్రేసీ బ్రాబిన్ మాట్లాడుతూ, యార్క్‌షైర్, తెలంగాణ మధ్య అనేక సారూప్యతలు ఉన్నాయని, రెండు ప్రాంతాలు సోదర భావంతో కలిసి పనిచేసే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అంతకుముందు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు బ్రిటన్ ప్రతినిధి బృందానికి స్వాగతం పలికారు. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను సందర్శించాలని ఆహ్వానించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, క్లీన్ ఎనర్జీ, నాలెడ్జ్ ఆధారిత ఆర్థికాభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించిందని వివరించారు. ఉత్తర ఇంగ్లండ్ ప్రాంతానికి ఉన్న పారిశ్రామిక, సాంకేతిక సామర్థ్యాలతో తెలంగాణ అభివృద్ధి లక్ష్యాలకు మంచి అనుసంధానం ఉందన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి నేతృత్వంలోని బృందం బ్రిటన్‌లో పర్యటించి ప్రముఖ విశ్వవిద్యాలయాలు, వ్యాపార సంస్థలతో భాగస్వామ్యాలు కుదుర్చుకున్న విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలకు తెలంగాణ కేంద్రంగా ఎదిగే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఖఖ--×అఱఖు జజుూా ఒ =వస్త్రఱశీఖుశ్రీ ూఎఅవతీస్త్రఱవం' పేరుతో యూకే--ఇండియా బిజినెస్ కౌన్సిల్ (ఖఖ×దీజ) రూపొందించిన నివేదికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూకే--ఇండియా బిజినెస్ కౌన్సిల్ సీఈవో కిషోర్ జయరామన్, హైదరాబాద్ బ్రిటిష్ డిప్యూటీ హైకమిషన్ ప్రతినిధులు, కె. రామకృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు సంజయ్ జాజు సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రైతుల పంటలు చేతికొచ్చే వరకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి

లేదని నిలదీశారు. నైనీ, మహానది నుంచి బొగ్గు సరఫరాకు లింకేజీ ఏర్పాట్లు చేసినప్పటికీ యాదాద్రి విద్యుత్ ప్లాంట్‌లో పూర్తి సామర్థ్యంతో ఉత్పత్తి ఎందుకు జరగడం లేదని ఆరా తీశారు. విద్యుత్ అంతరాయాలకు రోజుకో కారణం చెప్పవద్దని, నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైతే విద్యుత్ శాఖ స్పెషల్ సీఎస్, జెన్‌కో సీఎండీతో పాటు సంబంధిత ఐఏఎస్ అధికారులను సస్పెండ్ చేస్తానని స్పష్టం చేశారు.

ఎల్‌నినోను కోవిడ్ తరహా విపత్తుగా పరిగణించాలి

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఏర్పడుతున్న పరిస్థితులను కోవిడ్ తరహా విపత్తుగా పరిగణించి అన్ని ప్రభుత్వ శాఖలు అప్రమత్తంగా వ్యవహరించాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం సాధారణ సమస్యగా కనిపిస్తున్న పరిస్థితులు ముందస్తు చర్యలు తీసుకోకపోతే తీవ్ర సంక్షోభంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతి శాఖ తన పరిధిలో ఎల్‌నినో ప్రభావాన్ని లోతుగా అంచనా వేసి, సమస్యలను అధిగమించేందుకు పరిష్కార మార్గాలను గుర్తించాలని సూచించారు. ఈ పరిస్థితులు ఎంతకాలం కొనసాగుతాయో చెప్పలేమని, మళ్లీ వర్షాలు కురిసే వరకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది జూన్ వరకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

తాగునీరు, పశుగ్రాసం కొరత రాకుండా చర్యలు

వర్షాభావ పరిస్థితుల్లో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి సరఫరా సజావుగా జరిగేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నిర్మాణ రంగంతో పాటు ఇతర అవసరాలకు మురుగునీటి శుద్ధి కేంద్రాల్లో (ఎస్టీపీలు) శుద్ధి చేసిన నీటిని వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో పశువులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, పశుగ్రాసం కొరత ఏర్పడకుండా ముందుగానే అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రతి మండలానికి ప్రత్యేక పర్యవేక్షణ అధికారులు

ఎల్‌నినో ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు ప్రతి మండలానికి గ్రూప్-1, గ్రూప్-2 స్థాయి అధికారులను నియమించాలని సీఎం ఆదేశించారు. ఆయా మండలాల్లో వర్షాభావ పరిస్థితులు, విద్యుత్, తాగునీటి సరఫరా, పంటల పరిస్థితి, పశు గ్రాసం లభ్యతను నిరంతరం పర్యవేక్షించే బాధ్యతలను వారికి అప్పగించాలని సూచించారు. మండలాల వారీగా పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదించేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.

గ్రామసభలు, కళాజాతలతో ప్రజలకు అవగాహన

ఎల్‌నినో ప్రభావం, రాబోయే సంక్షోభ పరిస్థితులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. దసరా తర్వాత దీపావళి వరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కళాజాతల ద్వారా ఎల్‌నినో ప్రభావాన్ని ప్రజలకు వివరించాలని, నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడంతో పాటు భవిష్యత్తులో ఎదురయ్యే పరిస్థితులను అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అన్ని వర్గాల ప్రజలకు పరిస్థితుల తీవ్రతను వివరించాలని, మళ్లీ వర్షాలు కురిసే వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ సమీక్షలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం సలహాదారు కె. రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో పాటు విద్యుత్, వ్యవసాయం, ఆర్థిక, పంచాయతీరాజ్, రెవెన్యూ, వైద్యారోగ్య, పౌరసరఫరాలు, మున్సిపల్, హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా, భూగర్భ జలాల శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## యువత, మహిళలకు పారిశ్రామిక రంగంలో ప్రాధాన్యం

స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగాలని రేవంత్ రెడ్డి అన్నారు. భారత్‌ను 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న వికసిత్ భారత్ - 2047 లక్ష్యానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో 2025లో తెలంగాణ రైజింగ్--2047 గ్లోబల్ సమ్మిట్ నిర్వహించి, తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినట్లు తెలిపారు. రాష్ట్రాన్ని మూడు ప్రాంతీయ ఆర్థిక విభాగాలుగా విభజించి, ఆయా ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు, జనాభా, వనరులకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పరిధిలోని సుమారు 2,100 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (CURE)గా గుర్తించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్‌లో కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలికి తరలించి, నగరంలో సేవారంగానికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. పరిశ్రమల తరలింపునకు అవసరమైన రాయితీలు, అనుమతులు, సహకారం అందించేందుకు హిల్ట్ పాలసీని తీసుకొచ్చినట్లు వివరించారు. ఓఆర్ఆర్‌కు వెలుపల సుమారు 50 కిలోమీటర్ల పరిధిలో 360 కిలోమీటర్ల మేర రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్యనున్న సుమారు 10,500 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ (ూఖ=జు)గా అభివృద్ధి చేసి, తయారీ పరిశ్రమలకు కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో స్టార్టప్‌లు, కొత్త పరిశ్రమలు స్థాపించేందుకు యువ పారిశ్రామికవేత్తలకు విస్తృత అవకాశాలు ఉంటాయన్నారు. ఆర్ఆర్ఆర్ నుంచి రాష్ట్ర సరిహద్దుల వరకు ఉన్న సుమారు లక్ష చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ (RARE)గా అభివృద్ధి చేయాలని ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఓఆర్ఆర్ నిర్మాణం హైదరాబాద్ అభివృద్ధికి దోహదపడిందని, మెరుగైన రవాణా అనుసంధానంతో ఐటీ, ఫార్మా, విద్య, సేవారంగాలు విస్తరించి నగరం నాలెడ్జ్ హబ్‌గా ఎదిగిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచంలోని ప్రముఖ నగరాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమన్నారు. ప్రపంచ ప్రఖ్యాత సంస్థల్లో భారతీయులు ఉన్నత స్థానాల్లో పనిచేస్తున్నారని, ఉద్యోగాలకు మాత్రమే పరిమితం కాకుండా సొంతంగా స్టార్టప్‌లు స్థాపించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని యువతకు సూచించారు. తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు పెట్టుబడిదారులు ముందుకు వచ్చి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

ప్రపంచవ్యాప్తంగా మహిళల భాగస్వామ్యం పెరిగిన దేశాలు ఆర్థికంగా పురోగమిస్తున్నాయని పేర్కొంటూ, భారతదేశంలోనూ మహిళల పారిశ్రామిక భాగస్వామ్యాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. యువత, మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తే పారిశ్రామిక రంగంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎంపీలు డాక్టర్ లక్ష్మణ్, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# సంపాదకీయం..

## భారత్‌లో స్టార్‌లింక్ వివాదం

భారత్‌లో స్టార్‌లింక్ ఎంట్రీపై ఎలాన్ మస్క్ వ్యాఖ్యల కలకలం రేపుతున్నాయి. అంబానీపై విమర్శలు స్పెక్ట్రమ్ కేటాయింపులు, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి స్పందనలతో వివాదం ప్రారంభమయింది. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్, భారత పారిశ్రామిక దిగ్గజం ముఖేష్ అంబానీల మధ్య నడుస్తున్న వాణిజ్య పోరు సరికొత్త రాజకీయ, సామాజిక రచ్చకు దారితీసింది. భారత ప్రజలపై తమ ఏకఛత్రాధిపత్యాన్ని కాపాడుకోవడానికి కొందరు ఒలిగార్క్‌లు స్టార్‌లింక్‌ను అడ్డుకుంటున్నారు.. భారత్‌కు నిజమైన బాస్ అంబానీయేనా? అంటూ ఎలాన్ మస్క్ ఎక్స్ వేదికగా విరుచుకుపడటంతో ఈ అంశం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే, ఈ ఆరోపణలు కేవలం ఒక వ్యాపార పోటీకి ప్రతిరూపమా లేక దేశీయ నియంత్రణలు, భద్రతా ప్రమాణాలకు సంబంధించిన అంశమా అన్నది లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉంది.స్టార్‌లింక్ అనేది ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ఎక్స్ సంస్థ రూపొందించిన లో-ఎర్త్ ఆర్బిట్ ఉపగ్రహ నెట్‌వర్క్. సాంప్రదాయ ఫైబర్ లేదా సెల్ టవర్ల అవసరం లేకుండా, అంతరిక్షంలో ఉన్న వేలాది చిన్న ఉపగ్రహాల ద్వారా నేరుగా భూమిపై ఉన్న డిష్, రిసీవర్లకు హై-స్పీడ్ శాటిలైట్ ఇంటర్నెట్‌ను ఇది అందిస్తుంది. భౌగోళికంగా చేరుకోలేని కొండ ప్రాంతాలు, అడవులు , మారుమూల గ్రామాలకు ఇది ఇంటర్నెట్ సౌకర్యాన్ని కల్పిస్తుంది. భారత్‌లో ప్రవేశించేందుకు స్టార్‌లింక్ గత ఐదేళ్లుగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, వ్యాపార నిబంధనలు , స్పెక్ట్రమ్ కేటాయింపు పద్ధతులపై దేశీయ టెలికాం కంపెనీలైన రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్‌తో ప్రధాన విభేదాలు తలెత్తాయి.అసలు వివాదానికి ప్రధాన మూలం స్పెక్ట్రమ్ కేటాయింపు విధానం . అంతర్జాతీయ నిబంధనల ప్రకారం శాటిలైట్ స్పెక్ట్రమ్‌ను వేలం వేయకుండా పరిపాలనా ప్రాతిపదికన కేటాయించాలని మస్క్ వాదిస్తుండగా, దేశీయ స్పెక్ట్రమ్‌ను వేలం ద్వారా మాత్రమే కేటాయించాలని, అప్పుడే లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ ఉంటుందని అంబానీ నేతృత్వంలోని జియో పట్టుబట్టింది. దీనికితోడు జాతీయ భద్రత, డేటా లోకలైజేషన్ అంశాలు ప్రధాన అవరోధాలుగా మారాయి. భారతీయుల డేటా దేశీయ సర్వర్లలోనే భద్రంగా ఉండాలని, భద్రతా ఏజెన్సీలు నిఘా పెట్టేలా శాటిలైట్ గేట్‌వేలను ఏర్పాటు చేయాలని కేంద్రం స్పష్టం చేసింది. మస్క్ ఆరోపణలను కేంద్ర నివేదికలు తీవ్రంగా ఖండించాయి. టెలికాం నియంత్రణలన్నీ పారదర్శకంగా, వివక్ష రహితంగా ఉన్నాయని, స్టార్‌లింక్‌తో పాటు ఇతర మూడు సంస్థలు కూడా ఒకే భద్రతా తనిఖీల దశలో ఉన్నాయని కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.ఈ వ్యాపార పోరు కాస్త రాజకీయ రంగు పులుముకుంది. మస్క్ వ్యాఖ్యలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందిస్తూ.. వెల్‌కమ్ టూ ఇండియా ఎలాన్.. అసలు వ్యక్తి ఎవరో తెలిసే వరకు వేచి చూడండి అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. దీనికి మస్క్ థాంక్యూ రాహుల్, ఇది నిజంగా ఆందోళనకరం అని బదులిచ్చారు. ఇక తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ వివాదంపై స్పందిస్తూ, వినూత్న శాటిలైట్ ఇంటర్నెట్ సాంకేతికతను భారత్ ఆహ్వానించాలని, కొందరి పారిశ్రామిక ప్రయోజనాల కోసం అంతర్జాతీయంగా బ్రాండ్ ఇండియా ను బలహీనపరచకూడదని పేర్కొన్నారు. కాంగ్రెస్ శ్రేణులు దీనిని కేంద్ర ప్రభుత్వం, కార్పొరేట్ దిగ్గజాల బంధానికి నిదర్శనంగా విమర్శించగా, బిఆర్ఎస్, బిజెపి వర్గాలు భద్రతా నియంత్రణలను పక్కనబెట్టి విదేశీ సంస్థలకు కార్పెట్ పరిచే ప్రసక్తే లేదని స్పష్టం చేశాయి. ఈ మొత్తం వివాదంపై ముఖేష్ అంబానీ, రిలయన్స్ జియో వర్గాలు ఇప్పటివరకు ప్రత్యక్షంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. అయితే, జియో కూడా స్వయంగా అంతరిక్ష ఉపగ్రహ ఇంటర్నెట్ నెట్‌వర్క్‌ను సొంతంగా అభివృద్ధి చేసేందుకు బిలియన్ డాలర్ల ప్రణాళికలతో సిద్ధమవుతోంది. కాబట్టి, విదేశీ దిగ్గజమైన స్టార్‌లింక్ భారత్‌లోకి ముందే అడుగుపెడితే దేశీయ టెలికాం పరిశ్రమకు, ముఖ్యంగా 5ఉ వ్యాపారానికి గట్టి పోటీ ఎదురవుతుందనేది బహిరంగ రహస్యమే.నిబంధనలు తీరి స్టార్‌లింక్ భారత మార్కెట్లోకి వస్తే మారుమూల ప్రాంతాల్లో నెట్‌వర్క్ విప్లవం రావడం ఖాయం. అయితే డివైజ్ ధరలు, ప్లాన్ చార్జీలు సామాన్యుడికి అందుబాటులో ఉంటాయా లేదా అన్నది ప్రశ్నార్థకమే. ఎలాన్ మస్క్ చేసిన ఆరోపణలు కేవలం ఏకపక్ష వ్యాపార కోపంతో కూడుకున్నవా లేక విదేశీ పెట్టుబడులకు భారత నిబంధనలు కఠినంగా మారుతున్నాయా అనే దానిపై విస్తృత విశ్లేషణలు నడుస్తున్నాయి. జాతీయ భద్రత , డేటా రక్షణ విషయంలో రాజీ పడకుండానే, దేశీయ , అంతర్జాతీయ సంస్థలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా భారత టెలికాం రంగాన్ని ఆరోగ్యకరమైన పోటీ వైపు నడిపించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది. టెక్ దిగ్గజం, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని, రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీని టార్గెట్ చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "భారత ప్రధాన మంత్రి అంబానీ గారూ.." అంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్టులు దుమారం రేపుతున్నాయి. భారత్‌లో తన స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలకు అనుమతులు లభించడంలో తీవ్ర జాప్యం జరుగుతుండటంపై అసహనం వ్యక్తం చేశారు. దేశీయ టెలికాం రంగాన్ని శాసిస్తున్న ముకేశ్ అంబానీ ప్రయోజనాల కోసమే తమకు అడ్డంకులు సృష్టిస్తున్నారని, ఇది ముమ్మాటికీ గుత్తాధిపత్యమేనని ఆరోపించారు. భారత్‌లో తన స్టార్ లింక్ ఇంటర్నెట్ సేవలకు అడ్డంకులు తొలగకపోవడంతో రిలయన్స్ అధినేతను, కేంద్రంలో అధికారంలో ఉన్న ఔఅం బీజేపీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ఎలాన్ మస్క్ సంచలన ఆరోపణలు చేశారు. శాటిలైట్ స్పెక్ట్రమ్ కేటాయింపులు, భారత్‌లోకి స్టార్‌లింక్ ప్రవేశంపై రిలయన్స్ జియోతో వివాదం నడుస్తున్న సమయంలో ఎలాన్ మస్క్ పాత పోస్టులు షేర్ చేసి అటు కేంద్రంలోని బీజేపీని, ఇటు అంబానీని ఇరుకున పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు.తన ఆరోపణలకు బలం చేకూర్చేందుకు ఎలాన్ మస్క్ ఎక్స్ వేదికగా 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్', 'అల్ జజీరా' గతంలో రాసిన కథనాలను షేర్ చేశారు. ఎలక్టోరల్ బాండ్ల) ద్వారా రిలయన్స్ అనుబంధ సంస్థగా ప్రచారంలో ఉన్న 'క్విక్ సప్లై' కంపెనీ, అధికార బీజేపీకి రూ. 385 కోట్లు, శివసేన పార్టీకి రూ. 25 కోట్లు విరాళంగా ఇచ్చిందని ఆ కథనాల్లో కనిపిస్తుంది. బీజేపీకి అందిస్తున్న విరాళాల ద్వారానే రిలయన్స్ అధినేత అంబానీ మద్దతు పొందుతున్నారని మస్క్ ఆరోపించారు. అయితే, క్విక్ సప్లై కంపెనీ ఇండిపెండెంట్ సంస్థ అని, దాంతో తమకు ఎలాంటి సంబంధం లేదని రిలయన్స్ ఇదివరకే క్లారిటీ ఇచ్చింది. మస్క్ చేసిన తాజా వ్యాఖ్యలపై రిలయన్స్ నేరుగా స్పందించలేదు. వెనిజులాలో స్టార్ లింక్ సేవలు ప్రారంభమవుతున్నాయని, అందుకు కావాల్సిన అన్ని పర్మిషన్లు వచ్చాయని మస్క్ మరో పోస్ట్ చేశారు.ఎలాన్ మస్క్ ఆరోపణలను భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. భారత్ ఏ రంగంలోనూ గుత్తాధిపత్యాన్ని అనుమతించదని, అన్ని సంస్థలకు ఒకే విధమైన రూల్స్ ఉంటాయని తెలిపింది. ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్‌తో పాటు జియో శాటిలైట్, భారతీ ఎయిర్‌టెల్ మద్దతున్న వన్ వెబ్ కంపెనీలకు కూడా ప్రాథమిక లైసెన్సులు ఇచ్చామని కేంద్రం పేర్కొంది. అయితే వాణిజ్య సేవలు, స్పెక్ట్రమ్ కేటాయింపులకు ముందు భద్రతాపరమైన తనిఖీలు తప్పనిసరి అని, ఏ సంస్థలకు కేంద్రం వత్తాసు పలకాల్సిన అవసరం లేదని అధికారిక వర్గాలు స్పష్టం చేశాయి. అన్ని కంపెనీలకు ఒకే విధమైన భద్రతా నియమాలు వర్తిస్తాయని కేంద్రం స్పష్టం చేసింది. భారత్‌లో స్టార్ లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సర్వీస్ తేవాలని మస్క్ ప్రయత్నిస్తున్న క్రమంలో దేశంలోని వ్యాపార నిబంధనలు, స్పెక్ట్రమ్ కేటాయింపు పద్ధతులపై రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్‌తో ఆ విదేశీ కంపెనీ మధ్య విభేదాలు తలెత్తాయి.

## కమిషన్ల కోసమే సింగరేణిని దోచుకుంటున్నారు:

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సింగరేణి కార్మిక గర్జన' సభలో ఆయన ప్రసంగించారు. కమిషన్ల లెక్కలు తేలకపోవడం వల్లే నైని టెండర్లను ప్రభుత్వం రద్దు చేసిందని కేటీఆర్ ఆరోపించారు. నైని కుంభకోణాన్ని ఆపి రూ.30,000 కోట్లు ఆదా చేశామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పడాన్ని ప్రస్తావిస్తూ.. ప్రభుత్వ పెద్దల మధ్య వాటాలు తేలనప్పుడే ఇలాంటి కుంభకోణాలు బయటకు వస్తాయని ఎద్దేవా చేశారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' అనే కొత్త నిబంధన పేరుతో సింగరేణిలో సుమారు రూ.10,000 కోట్ల భారీ కుంభకోణం జరుగుతోందని కేటీఆర్ సంచలన ఆరోపణ చేశారు. దీనితో పాటు సోలార్, జిలెటిన్ స్టిక్స్ కొనుగోళ్లు, మరో నాలుగైదు అంశాల్లోనూ పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని దుయ్యబట్టారు. సింగరేణి కార్మికుల జీవితాలను నాశనం చేస్తున్న ఈ అక్రమాలపై ఆధారాలతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాశామని కేటీఆర్ వెల్లడించారు. ఇప్పటికే సింగరేణిలో జరుగుతున్న దోపిడీపై చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి సైతం ముఖ్యమంత్రికి లేఖ రాసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అధికార పార్టీ నేతలు ఒకరినొకరు కాపాడుకుంటూ, కమిషన్ల కోసం సింగరేణిని కొల్లగొడుతున్నారని ఆయన మండిపడ్డారు. సింగరేణిలో జరుగుతున్న అవకతవకలపై బీఆర్ఎస్ చేస్తున్న పోరాటంలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# పేదల సొంతింటి కల నెరవేరుతుంది

- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..






రంగారెడ్డి అక్టోబర్ 14, : పేదల సొంతింటి కల సహకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ అన్నోజిగూడ ఎల్ఐసి కాలనీ సమీపంలో సర్వేనెంబర్ 10 /పి లో ఇందిరమ్మ ఇండ్ల టవర్లకు బుధవారం నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, స్థానిక ఎంపీ పీటల రాజేందర్ లతో కలిసి భూమిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్నటువంటి ఇందిరమ్మ ఇండ్లు నిజమైన పేదవారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. డ్రా విధానంలో పారదర్శకంగా కేటాయిస్తున్నట్లు వివరించారు. పార్టీలకతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని తెలిపారు 2027 బతుకమ్మ పండుగ నాటికి లబ్ధిదారులకు ఇళ్లను నిర్మించి కాలాలను వారి చేతికి ఇస్తామని చెప్పారు. ఇళ్ల రిజర్వేషన్లు ఉచితంగా చేస్తామని రిజర్వేషన్ పత్రాల ఆధారంగా బ్యాంకుల ద్వారా 25 లక్షల వరకు ఉన్నాం పొందే అవకాశం ఉంటుందని వివరించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ. ప్రభుత్వం చేపడుతున్నటువంటి ఈ పథకము పేద ప్రజలపై భారం పడుతుందని ఆరు లక్షలకు బదులు ఒక లక్ష రూపాయలు కట్టించుకొని మిగతా ఐదు లక్షలు బ్యాంకు నుండి లోను ఇప్పించి ప్రజలకు ఇళ్ళను కట్టించి ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మాను చౌదరి హౌసింగ్ బోర్డ్ గౌతమ్, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, ఉపాధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, పోచారం మున్సిపాలిటీ పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులు కర్రే రాజేష్, మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పోచారం మాజీ సర్పంచ్ బాలగోని చిన్న నరసింహులు గౌడ్, ఉపాధ్యక్షులు మెట్టు గణేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ యూత్ అధ్యక్షులు బాలగోని వెంకటేష్ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బండారి శ్రీనివాస్ గౌడ్, నానావత్ రెడ్డి నాయక్, చింతల రాజశేఖర్, మెట్టు బాల్ రెడ్డి, నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, పన్నాల కొండల్ రెడ్డి, ధర్మారెడ్డి, బద్దం జగన్మోహన్ రెడ్డి, సామల సందీప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుర్వి శ్రీనివాస్ గౌడ్, ఏంజాల భాస్కర్ గౌడ్, అశోక్ ముదిరాజ్, బిజెపి నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, గొంగళ్ల మహేష్ కురుమ, పోచారం మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు!

- పూల బతుకమ్మలతో మహిళల సందడి
- శివకుమార్ శిష్య బృందం నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణ
- అన్నమయ్య కీర్తనలు, శాస్త్రీయ నృత్యాలతో అలరించిన చిన్నారులు



కాప్రా /అక్టోబర్ 14 : ఉప్పల్ మినీ శిల్పారామంలో బతుకమ్మ సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలు సందడి చేస్తూ సంప్రదాయ ఆటపాటల్లో పాల్గొన్నారు. అనంతరం నాట్యగురువు శివకుమార్ శిష్య బృందం ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వినాయక కౌతం, శివస్తుతి, జతిస్వరం, అన్నమయ్య కీర్తనలు, అయిగిరి నందిని, భో శంభో తదితర అంశాలను కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. లీలావతి, కవిత, దీక్ష, శాన్వి, అమృత, తనిష్క, హానిక, నిశిత, పూజ్యశ్రీ, అధ్య తదితర చిన్నారులు తమ నృత్య ప్రతిభతో అలరించారు. బతుకమ్మ ఆటపాటలు, శాస్త్రీయ నృత్యాలతో మినీ శిల్పారామం పండుగ శోభను సంతరించుకుంది.

# అభివృద్ధి పనులకు కమిషనర్ దిశానిర్దేశం!

- కుత్బుల్లాపూర్ జంక్షన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా జంక్షన్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి
- గాయత్రినగర్ పార్కులో ప్రజలకు అదనపు వసతులు కల్పించాలి
- సీఎస్ఆర్ నిధులతో క్రీడా మైదానం అభివృద్ధికి ప్రణాళిక
- క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించిన సైబరాబాద్ కమిషనర్ సృజన



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 14 ; ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి. సృజన అధికారులను ఆదేశించారు. బుధవారం కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌తో కలిసి జీడిమెట్ల సర్కిల్-55 పరిధిలో ఆమె క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించారు. కుత్బుల్లాపూర్ చౌరస్తా జంక్షన్ అభివృద్ధి, గాయత్రినగర్ ఫేజ్-3 పార్కు, ప్రతిపాదిత వార్డు కార్యాలయం పక్కన క్రీడా మైదానం ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

*రద్దీకి అనుగుణంగా జంక్షన్ అభివృద్ధి*

కుత్బుల్లాపూర్ చౌరస్తాలో నిత్యం వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా జంక్షన్‌ను అభివృద్ధి చేయడంపై కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రతిపాదిత అభివృద్ధి పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

*పార్కులో అదనపు వసతులు*

గాయత్రినగర్ ఫేజ్-3లోని పార్కు సముదాయాన్ని పరిశీలించిన కమిషనర్.. ప్రజలకు ఉపయోగపడేలా అదనపు సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. పార్కును త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతోపాటు, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

*సీఎస్ఆర్ నిధులతో క్రీడా మైదానం*

గాయత్రినగర్ ప్రతిపాదిత వార్డు కార్యాలయం పక్కన ఏర్పాటు చేయనున్న క్రీడా మైదానం అభివృద్ధి ప్రణాళికలను కమిషనర్ సమీక్షించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల సహకారంతో వాలీబాల్ కోర్టు ఏర్పాటు, వివిధ క్రీడలకు అవసరమైన మైదానాల అభివృద్ధి, ల్యాండ్‌స్కేపింగ్, మొక్కల పెంపకం ద్వారా పచ్చదనం పెంపొందించడం, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి అంశాలను పరిశీలించారు. ప్రతిపాదిత పనులను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలను సకాలంలో చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీల్లో జీడిమెట్ల సర్కిల్ ఉప కమిషనర్ డి. శంకర్ సింగ్, ఈఈ భద్రు నాయక్, ఏసీపీ సురేందర్ రెడ్డి, ఏఎంసీ పి. ఉదయ్ కుమార్, యూబీడీ మేనేజర్ మహేందర్, డిప్యూటీ ఈఈ దుర్గా ప్రసాద్, డిప్యూటీ ఈఈ (ఎస్‌డబ్ల్యూఎం) శివ ప్రకాష్, ఏఈఈ సాయి నికితా సేన్, స్పోర్ట్స్ పార్ట్‌టైమ్ కోచ్ బి.ఆర్. చేతన్‌తో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఎంతో దోహదం

### గుడి గుడికి జమ్మిచెట్టు.. ఊరు ఊరికి జమ్మిచెట్టు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



అంబర్‌పేట్: అక్టోబర్ 14; మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా హరితసేన ఆధ్వర్యంలో అంబర్‌పేట్ నియోజకవర్గంలో కొనసాగుతున్న 'గుడి గుడికి జమ్మిచెట్టు.. ఊరు ఊరికి జమ్మిచెట్టు' కార్యక్రమం నిరంతరంగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా బుధవారం గోల్నాక డివిజన్ అధ్యక్షుడు ఏ. సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో అంబర్‌పేట్ నియోజకవర్గంలోని తిరుమల నగర్‌లో డీసీపీ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎల్లమ్మ దేవాలయం వద్ద జమ్మి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ జమ్మి మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జోగినపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం పచ్చదనం పెంపొందించడంతో పాటు ప్రజల్లో పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు ఎంతగానో దోహదపడుతోందని ఎమ్మెల్యే కొనియాడారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. గోల్నాక డివిజన్ అధ్యక్షుడు ఏ. సురేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణతోనే భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని అన్నారు. జోగినపల్లి సంతోష్ కుమార్ స్ఫూర్తితో హరితసేన ఆధ్వర్యంలో చేపట్టిన 'గుడి గుడికి జమ్మిచెట్టు.. ఊరు ఊరికి జమ్మిచెట్టు' కార్యక్రమాన్ని అంబర్‌పేట్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. దేవాలయాల వద్ద జమ్మి మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున భాగస్వాములై మొక్కల సంరక్షణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు. అంబర్‌పేట్ నియోజకవర్గ అధ్యక్షుడు నిరంజన్ పూలే, నల్లకుంట అధ్యక్షురాలు పాటూరి స్వప్న మురళీధర్, బాగ్ అంబర్‌పేట్ డివిజన్ అధ్యక్షురాలు బండారి పద్మజా ముదిరాజ్, కాచిగూడ డివిజన్ అధ్యక్షుడు జంగాల అనిల్ కుమార్ యాదవ్, హరితసేన ముఖ్య నాయకులు నిమ్మల యాదగిరి, నల్గొండ నరేందర్, భూపతి కుమార్, సాయిరాం గౌడ్, రేవతి తదితరులతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులోనూ నిరంతరంగా కొనసాగిస్తూ అంబర్‌పేట్ నియోజకవర్గాన్ని మరింత పచ్చదనంతో నింపేందుకు కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

## డ్రైనేజీ నిర్మాణంలో నాణ్యత పాటించాలి అల్వాల్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



అల్వాల్, అక్టోబర్ 14, : డ్రైనేజీ నిర్మాణ పనులలోనాణ్యత పాటించాలని అల్వాల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. బుధవారం ఆమె, ఓల్డ్ అల్వాల్, బీమ్ రావునగర్, జానకి నగర్ కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...కాలనీలలో ప్రజల ఇబ్బందులు గుర్తించి డ్రైనేజీ పనులు చేపట్టడం జరిగిందని చెప్పారు. ఈ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బతుకమ్మ పండుగ,దసరా పండుగ లు ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తొందరగా ఈ పనులు పూర్తి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, శరణు గిరి, యాదగిరి గౌడ్, ప్రశాంత్, మహేందర్ గౌడ్, సాజిద్, గోపాల్ కాలనీవాసులు పాల్గొన్నారు

# కిడ్నీలో రాయికి చికిత్స.. ప్రాణాలు కోల్పోయిన ఎల్ఎల్‌బీ గోల్డ్ మెడలిస్ట్

- సికింద్రాబాద్ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో యువ న్యాయవాది ఐశ్వర్య మృతి
- కిడ్నీలో రాయి చికిత్సలో వైద్య నిర్లక్ష్యం జరిగిందని కుటుంబం ఆరోపణ
- ప్లేట్‌లెట్లు పడిపోయి బ్రెయిన్ హెమరేజ్‌తో మరణించారని ఆసుపత్రి వివరణ
- ఆసుపత్రి ఎదుట న్యాయవాదులు, కుటుంబ సభ్యుల ఆందోళన
- విచారణ జరపాలని ఆరోగ్య శాఖ మంత్రిని కోరిన న్యాయవాదులు

సికింద్రాబాద్ : సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ యువ న్యాయవాది మృతి చెందారు. కిడ్నీలో రాయికి చికిత్స పొందుతూ 28 ఏళ్ల ఐశ్వర్య మంగళవారం కన్నుమూశారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే ఆమె ప్రాణాలు కోల్పోయిందని కుటుంబ సభ్యులు, తోటి న్యాయవాదులు తీవ్ర ఆరోపణలు చేస్తూ ఆందోళనకు దిగారు. ఎల్ఎల్‌బీలో గోల్డ్ మెడల్ సాధించిన ఐశ్వర్యకు ఇటీవలే వివాహమైంది. కడుపు నొప్పితో బాధపడుతుండటంతో ఆమెను అక్టోబరు 6న ఆసుపత్రిలో చేర్పించారు. పరీక్షలు చేసిన వైద్యులు కిడ్నీలో 2 మిల్లీమీటర్ల పరిమాణంలో రాయి ఉందని, దానికి సర్జరీ అవసరమని చెప్పారని కుటుంబం చెబుతోంది. వాస్తవానికి అంత చిన్న రాయి మందులతోనే కరిగిపోతుందని, కానీ ఆసుపత్రి యాజమాన్యం శస్త్రచికిత్స చేయాలని ఒత్తిడి చేసి, ప్రాథమికంగా రూ.3 లక్షలు కట్టించుకుందని ఆరోపించారు. చికిత్స సమయంలో ఐశ్వర్య రక్తపోటు ఒక్కసారిగా పడిపోవడంతో ఆమెను మెడికల్ ఐసీయూకి తరలించినట్లు వైద్యులు తెలిపారు. యాంటీబయాటిక్స్ ఇచ్చినా ఆమె పరిస్థితి మెరుగుపడలేదని, 80 శాతం బ్రెయిన్ డెడ్ అయిందని కుటుంబానికి సమాచారం ఇచ్చారు. అనంతరం ఆమె మరణించారు. ఈ ఘటనపై ఆసుపత్రి వర్గాలు స్పందిస్తూ... కిడ్నీ నుంచి మూత్రనాళానికి వెళ్లే మార్గంలో పెద్ద రాయి అడ్డుపడటంతోనే శస్త్రచికిత్స చేశామని తెలిపాయి. ఆ తర్వాత ఇన్ఫెక్షన్ సోకి, ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గిపోయి, మెదడులో రక్తస్రావం (బ్రెయిన్ హెమరేజ్) కావడంతో మరణం సంభవించిందని వివరించాయి. ఐశ్వర్య మరణంతో కుటుంబ సభ్యులు, తోటి న్యాయవాదులు ఆసుపత్రి ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. బాధ్యులైన వైద్యులను వెంటనే అరెస్ట్ చేయాలని, ఘటనపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలువురు సీనియర్ న్యాయవాదులు తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి, ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. మొత్తం చికిత్స కోసం రూ.7 లక్షల నుంచి రూ.9 లక్షల వరకు ఖర్చు చేసినట్లు కుటుంబం చెబుతోంది. కిడ్నీలో రాయి పరిమాణం, శస్త్రచికిత్స ఆవశ్యకత, మరణానికి దారితీసిన పరిస్థితులపై కుటుంబం, ఆసుపత్రి ఇస్తున్న పరస్పర విరుద్ధమైన వాదనలతో గందరగోళం నెలకొంది.



## పి డి ఎస్ యు ఆధ్వర్యంలో రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ కార్యాలయం ముందు ధర్నా విజయవంతం చేయండి.

**PDSU ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ పిలుపు.**



హన్మకొండ , అక్టోబర్ 13, తెలుగు రేఖ : ఓటు హక్కును హరించే SIR ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలి. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలనీ డిమాండ్ చేస్తూ భారత ఎన్నికల సంఘం (ECI) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపడుతున్న ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (Special Intenssive Revision -- SIR) ప్రక్రియ రద్దు చేయాలని రేపు జరగబోయే స్టేట్ జుజ ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయాలని విద్యార్థుల కు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి పిలుపునివ్వడం జరిగింది.

# నేనెప్పుడూ పాలకుడిని కాదు.. ప్రజా సేవకుడినే!

**గెలిచిన నాటి నుంచి ప్రజల్లోనే ఉంటున్నా.. ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం: ఎమ్మెల్యే నాయిని..**

**రూ.20 లక్షలతో దీన్‌దయాళ్ నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన..**



హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 ( విజన్ ఆంధ్ర ) : నేనెప్పుడూ పాలకుడిని కాదు.. ప్రజా సేవకుడినే. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ప్రజల్లోనే ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నా. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు క్యాంపు కార్యాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 31వ ,50 వ డివిజన్ పరిధిలోని దీన్‌దయాళ్ నగర్‌లో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాలనీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.శాయంపేట డివిజన్‌లో గత మూడేళ్లుగా అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పూర్తిస్థాయి గ్రామీణ వాతావరణం కలిగిన శాయంపేట డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గతంలో శాయంపేట పరిధిలోని కొన్ని కాలనీలకు ఎమ్మెల్యేలు సైతం పర్యటించని పరిస్థితి ఉండేదని, తాను గెలిచిన నాటి నుంచి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని అన్నారు. ఇప్పటికే పలు కాలనీల్లో అంతర్గత రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశామని వివరించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందేలా కృషి చేశామని తెలిపారు. ఇంకా ఇళ్లు మంజూరు కావాల్సిన అర్హులైన లబ్ధిదారులు ఉన్నారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి రానున్న రోజుల్లో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి పలు స్థానిక సమస్యలను తీసుకువచ్చారు. వాటిలో కొన్నింటిని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించేలా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే, మిగిలిన సమస్యలను కూడా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపట్టడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ మార్క విజయ్,మాజీ కార్పొరేటర్లు మామిండ్ల రాజు,నెక్కొండ కవిత కిషన్,డివిజన్ అధ్యక్షులు సత్తు రమేష్,మాజీ అధ్యక్షులు సురేందర్ ,స్థానిక కాలనీ నాయకులు అశోక్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధిపేటలో రేవంత్ టూర్.. అప్రమత్తమైన హరీశ్!

సిద్ధిపేట, అక్టోబరు 14 : తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ యుద్ధం ముదురుతోంది. బీఆర్ఎస్ కీలక నేతల నియోజకవర్గాలను ప్రధాన లక్ష్యంగా చేసుకుని సీఎం రేవంత్ రెడ్డి దూకుడు పెంచారు. ప్రత్యక్షంగా అక్కడికి వెళ్లడం, బహిరంగ సభలు నిర్వహించడం, తద్వారా స్థానిక నేతల అక్రమాలు, వైఫల్యాలను ఎండగట్టడం కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే సిరిసిల్ల పర్యటన పూర్తి చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, తదుపరి అస్త్రాన్ని హరీశ్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్ధిపేటపై ప్రయోగించడానికి సిద్ధమవుతున్నారు. ఈ పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.ఇటీవల బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో కేటీఆర్‌కు సంబంధించిన ఆరోపణలు, అక్రమాస్తులు, హోటళ్ల అంశాలను రేవంత్ రెడ్డి బహిరంగంగానే ప్రస్తావించారు. ఈ ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ కలకలం రేపాయి. ఆ తర్వాత రేవంత్ రెడ్డి ప్రస్తావించిన ఆ హోటళ్లు తనవేనని కేటీఆర్ కూడా బహిరంగంగానే అంగీకరించడంతో ఈ అంశం మరింత ఊపందుకుంది. ఈ క్రమంలోనే సిరిసిల్ల తరహాలోనే హరీశ్ రావు నియోజకవర్గమైన సిద్ధిపేటను కూడా టార్గెట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.సీఎం రేవంత్ రెడ్డి సిద్ధిపేట పర్యటన ఖాయమన్న సంకేతాలు వెలువడటంతో హరీశ్ రావు ముందుగానే అప్రమత్తమయ్యారు. తెలంగాణలో కొత్త జిల్లాలు ఏర్పాటై పదేళ్లు పూర్తయిన సందర్భంగా సిద్ధిపేటలో ఆయన భారీ సభ నిర్వహించారు. వాస్తవానికి రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సభలు నిర్వహించాలని బీఆర్ఎస్ పిలుపునిచ్చినా మిగిలిన చోట్ల ఆశించిన స్పందన రాలేదు. కానీ హరీశ్ రావు మాత్రం దీన్ని తనకు అనుకూలంగా మలచుకోవడంలో సఫలమయ్యారు. ఈ సమావేశాన్ని తన రాజకీయ బలప్రదర్శనకు చక్కని వేదికగా ఉపయోగించుకున్నారు.త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి సిద్ధిపేటకు వస్తారని, తనపై తీవ్రస్థాయిలో విమర్శలు, ఆరోపణలు గుప్పిస్తారని హరీశ్ రావు ఈ సభలో ముందుగానే శ్రేణులకు వివరించారు. తనపై వచ్చే తుక్కు తుక్కు ఆరోపణలను నమ్మవద్దని ఆయన తన అభిమానులను, పార్టీ శ్రేణులను కోరారు. రేవంత్ రెడ్డి టార్గెట్ తనపైనే ఉంటుందని ముందే గ్రహించిన హరీశ్ రావు, కేడర్‌ను మానసికంగా సిద్ధం చేసే ప్రయత్నం చేశారు.కేవలం విమర్శలను తిప్పకొట్టడమే కాకుండా, అధికార పార్టీపై ఎదురుదాడికి కూడా హరీశ్ రావు ప్లాన్ చేశారు. సీఎం అయిన తర్వాత రేవంత్ రెడ్డి ఇప్పటివరకు సిద్ధిపేటకు రెండు సార్లు వచ్చినా, ఇక్కడ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. రేపు మరోసారి సీఎం వస్తే ఈ హామీల అమలుపై గట్టిగా నిలదీయాలని తన పార్టీ శ్రేణులకు, ప్రజలకు హరీశ్ రావు పిలుపునిచ్చారుమొత్తానికి, సీఎం రేవంత్ రెడ్డి రాకముందే సిద్ధిపేట వేదికగా హరీశ్ రావు రాజకీయ పావులు కదపడం, తనపై జరిగే దాడిని తిప్పకొట్టేందుకు ముందస్తు వ్యూహాలు రచించడం ఆసక్తికరంగా మారింది. సిరిసిల్లలో ఎదురైన పరిణామాల నుంచి గుణపాఠం నేర్చుకున్న బీఆర్ఎస్ నేతలు, సిద్ధిపేటలో ఎలాంటి వ్యూహాత్మక తప్పిదాలకు తావులేకుండా పకడ్బందీగా వ్యవహరిస్తున్నారు. రాబోయే రోజుల్లో సిద్ధిపేట వేదికగా అధికార, ప్రతిపక్షాల మధ్య మరింత తీవ్రస్థాయిలో మాటల యుద్ధం జరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

# హైదరాబాద్‌కు పరుగులెత్తే రోజులు పోయాయి!!

**రామగుండం 'సిమ్స్'లో వెలుగుల విప్లవం**

**చీకట్లను చీల్చి పేదవాడి కంటికి ప్రాణం పోస్తున్న సర్కారు దవాఖాన**

**అక్టోబర్ 15న మెగా స్క్రీనింగ్ క్యాంప్**




పెద్దపల్లి అక్టోబర్ 14 : చూపు మసకబారితే గుండెల్లో రైళ్లు పరిగెత్తే సామాన్యుడి వేదన వర్ణనాతీతం. "పెద్ద ఆసుపత్రికి వెళ్లాలి.. చేతిలో చిల్లిగవ్వ లేదు.. కళ్లు కనిపించకపోతే బతుకెలా?" అన్న భయం ఎన్నో పేద కుటుంబాలను నిలువునా కుదిపేస్తుంది. కానీ, రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (సిమ్స్) ఇప్పుడు ఆ నిస్సహాయతపై తిరుగుబాటు చేస్తోంది. పెద్ద కార్పొరేట్ హాస్పిటల్స్ లేదా హైదరాబాద్‌లోని సరోజినీ దేవి కంటి ఆసుపత్రికి వెళ్తేనే నయమవుతుందనుకున్న అత్యంత క్లిష్టమైన కేసులను, స్థానికంగానే విజయవంతం చేస్తూ వైద్యరంగంలో సరికొత్త చరిత్ర లిఖిస్తోంది.

**ఈ రోజే (అక్టోబర్ 15) ఉచిత కంటి వైద్య శిబిరం.. మీ కంటికి భరోసా!**

జిల్లా ప్రజలందరికీ వెలుగులు పంచేందుకు రామగుండం సిమ్స్ మరో అడుగు ముందుకు వేసింది. ఈ నెల 15వ తేదీన (నేడు) ఆసుపత్రి ఆవరణలో భారీ స్థాయిలో 'ఉచిత కంటి పరీక్షల స్క్రీనింగ్ క్యాంప్' నిర్వహిస్తున్నారు.

**పరీక్షలు ఎవరి కోసం?**

కంటి శుక్లం (క్యాటరాక్ట్), కంటి కండ పెరగడం (ప్టెరిజియం), దృష్టి లోపాలు, తలనొప్పి, కంటి ఒత్తిడి వంటి సమస్యలతో బాధపడే ప్రతి ఒక్కరికీ నిపుణులైన వైద్యులు అత్యాధునిక పరికరాలతో ఉచితంగా స్క్రీనింగ్ చేస్తారు.

**ఆపరేషన్లు అవసరమైతే?**

పైసా ఖర్చు లేకుండా, నయాపైసా భారం పడకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్థానికంగానే శస్త్రచికిత్సలు అందిస్తారు. చూపు అనేది దేవుడిచ్చిన గొప్ప వరం. ఆర్థిక స్తోమత లేక ఎవరూ చీకట్లలో




మగ్గిపోకూడదన్నదే మా సంకల్పం. చిన్న సమస్యే కదా అని నిర్లక్ష్యం చేయకండి. రేపు జరిగే స్క్రీనింగ్ శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకోండి.. మీ కంటి చూపును కాపాడుకోండి అని పిలుపు ఇస్తున్నారు డాక్టర్ గోపీకృష్ణ, నేత్ర వైద్య విభాగం ఇన్‌చార్జి, సిమ్స్ రామగుండం. లక్షల రూపాయల ఫీజులు చెల్లించలేక, సుదూర ప్రాంతాలకు ప్రయాణించలేక సతమతమయ్యే పెద్దపల్లి జిల్లా ప్రజలకు ఈ సర్కారు దవాఖాన ఒక సంజీవనిలా మారింది. కంటి చూపును కాపాడుకోవడానికి ఇంతకంటే మంచి అవకాశం మళ్లీ రాదు. మీ ఇంట్లోని పెద్దవారిని, ఇరుగుపొరుగు వారిని చైతన్యవంతం చేయండి.. ఈ రోజు జరిగే ఈ మెగా స్క్రీనింగ్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి.

# అయిజ మున్సిపాలిటీలో కాంగ్రెస్ కు బిగ్ షాక్!

**ఒక్కసారిగా 7 మంది కౌన్సిలర్లు రాజీనామా**

**- అధికార పార్టీలో కలకలం!**

**మంత్రి జూపల్లి, ఎంపీ మల్లు రవి తీరు నచ్చకే రాజీనామా!**

**సంపత్ వర్సెస్ జూపల్లి, మల్లు రవి వార్ మొదలైందా? గద్వాల కాంగ్రెస్ లో ముసలం!**



గద్వాల, అక్టోబర్ 14, :ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ లో పెద్ద కుదుపు మొదలైంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా ఇంకా పార్టీలో గ్రూపు తగాదాలు తగ్గడం లేదు. తాజాగా గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అయిజ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన మొత్తం 7 మంది కౌన్సిలర్లు ఒకేసారి తమ పదవులకు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఒకరు ఇద్దరు కాదు, ఏకంగా ఏడుగురు కౌన్సిలర్లు ఒకే రోజు రాజీనామా చేయడం ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.

***రాజీనామాకు కారణం ఏంటి?***

ఈ ఏడుగురు కౌన్సిలర్లు రాజీనామా లేఖలో సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీరు, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి తీరు నచ్చకనే తాము రాజీనామా చేస్తున్నట్లు స్పష్టంగా పేర్కొన్నారు. గెలిచినప్పటి నుండి తమను ఏనాడూ పట్టించుకోలేదని, మున్సిపాలిటీ అభివృద్ధి పనుల్లో తమ మాటకు విలువ లేదని, కనీసం నిధులు కూడా ఇవ్వడం లేదని, కేవలం తమ అనుచరులకే పెద్దపీట వేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా తమ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో మంత్రి, ఎంపీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కార్యకర్తలను, ప్రజలను కలవడానికి కూడా ఇష్టపడటం లేదని ఆరోపించారు.

***అసలు తెర వెనుక కథ ఏంటి? సంపత్ ఫ్యాక్టర్!***

ఈ రాజీనామాల వెనుక కేవలం అభివృద్ధి అనే కారణం మాత్రమే కాదు, బలమైన రాజకీయ కారణం కూడా ఉందని జిల్లాలో జోరుగా చర్చ జరుగుతోంది. రాజీనామా చేసిన 7 మంది కౌన్సిలర్లు కూడా గద్వాల మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి డీకే అరుణ కుమారుడు, ప్రస్తుత గద్వాల నియోజకవర్గ ఇంఛార్జ్ అయిన బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అనుచరుడు అయిన సర్వాయపల్లి సంపత్ వర్గానికి చెందిన నాయకులు కావడం గమనార్హం. గత కొన్ని నెలలుగా గద్వాల కాంగ్రెస్ లో సంపత్ వర్గానికి, మంత్రి జూపల్లి కృష్ణారావు వర్గానికి మధ్య తీవ్ర విభేదాలు నడుస్తున్నాయి. కొల్లాపూర్ నియోజకవర్గ ఇంఛార్జ్ గా ఉన్న జూపల్లి, గద్వాల వ్యవహారాల్లో కూడా జోక్యం చేసుకుంటున్నారని, సంపత్ ను పక్కన పెట్టే ప్రయత్నం చేస్తున్నారని సంపత్ వర్గం ఆరోపిస్తోంది. అలాగే ఎంపీ మల్లు రవి కూడా జూపల్లి కృష్ణారావు వైపే మొగ్గు చూపుతున్నారని వారి వాదన. అందుకే ఇది కేవలం కౌన్సిలర్ల రాజీనామా కాదు, గద్వాలలో సంపత్ ఎం జూపల్లి – మల్లు రవి మధ్య జరుగుతున్న ఆధిపత్య పోరులో భాగమేనని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. సంపత్ తన బలాన్ని నిరూపించుకునేందుకే తన వర్గం కౌన్సిలర్లతో రాజీనామా చేయించారని జోరుగా ప్రచారం జరుగుతోంది.

***ఇప్పుడు ఏం జరగబోతోంది?***

ఏడుగురు కౌన్సిలర్లు రాజీనామా చేయడంతో అయిజ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న మెజారిటీకి గండి పడింది. ఈ మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డులు ఉండగా, గత ఎన్నికల్లో కాంగ్రెస్ 9 వార్డుల్లో గెలిచింది. ఇప్పుడు 7 మంది వెళ్లిపోతే కాంగ్రెస్ బలం కేవలం 2 కు పడిపోతుంది. దీంతో అయిజ మున్సిపాలిటీ చైర్మన్ పీఠం కూడా కాంగ్రెస్ కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ పరిణామం కేవలం అయిజకే పరిమితం కాదు. రేపు గద్వాల మున్సిపాలిటీలో కూడా ఇదే పరిస్థితి రిపీట్ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. గద్వాల మున్సిపాలిటీలో కూడా సంపత్ వర్గానికి చెందిన కౌన్సిలర్లు ఎక్కువ మంది ఉన్నారు. మరి ఈ రాజీనామాలపై మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి ఎలా స్పందిస్తారు? సంపత్ వర్గాన్ని బుజ్జగిస్తారా? లేక ఉప ఎన్నికలకు వెళ్తారా? అనేది వేచి చూడాలి. మొత్తానికి గద్వాల కాంగ్రెస్ లో ముసలం మొదలైందని మాత్రం స్పష్టంగా అర్థమవుతోంది.

# వాణిజ్య కమిటీ సమావేశాల్లో పాల్గొన్న ఎంపీ అర్వింద్




నిజామాబాద్, అక్టోబర్14: : నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి న్యూఢిల్లీలో అక్టోబర్ 12, 13 తేదీల్లో జరిగిన విదేశీ విరాళాల నియంత్రణ చట్టం సవరణ బిల్లుపై ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ సమావేశాల్లో, అలాగే అక్టోబర్ 14న జరిగిన వాణిజ్య కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఎఫ్ సి ఆర్ ఏ సవరణ బిల్లును సమగ్రంగా పరిశీలించేందుకు ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ సమావేశాల్లో విదేశీ విరాళాల నియంత్రణ, వాటి వినియోగంలో పారదర్శకత, జవాబుదారీతనం, చట్టపరమైన నిబంధనల అమలు వంటి కీలక అంశాలపై చర్చ జరిగింది. అక్టోబర్ 12, 13 తేదీల్లో జరిగిన సమావేశాల్లో వివిధ మత, సామాజిక, సేవా సంస్థల ప్రతినిధులు, చార్టర్డ్ అకౌంటెంట్లు, న్యాయ నిపుణులు, విద్యాసంస్థల ప్రతినిధుల నుంచి బిల్లుపై అభిప్రాయాలు, సూచనలను కమిటీ స్వీకరించింది. విదేశాల నుంచి అందే నిధులు చట్టబద్ధమైన మార్గాల్లో వినియోగించబడేలా చూడటం, నిధుల వినియోగంలో పారదర్శకతను పెంపొందించడం, సంబంధిత సంస్థల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం వంటి అంశాలు ఈ సమావేశాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

***వాణిజ్య కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీ***

అక్టోబర్ 14న న్యూఢిల్లీలో జరిగిన వాణిజ్య కమిటీ సమావేశంలోనూ ఎంపీ అర్వింద్ ధర్మపురి పాల్గొన్నారు. దేశ వాణిజ్య రంగ అభివృద్ధి, పారిశ్రామిక పురోగతి, ఎగుమతుల ప్రోత్సాహం, దేశీయ పరిశ్రమలకు అవకాశాల కల్పన, వాణిజ్య రంగంలో ఎదురవుతున్న సవాళ్లు వంటి అంశాలపై పార్లమెంటరీ కమిటీల ద్వారా జరిగే పరిశీలనలు, చర్చలు దేశ ఆర్థికాభివృద్ధికి కీలకమైనవి.పార్లమెంటరీ కమిటీల సభ్యుడిగా వివిధ రంగాలకు సంబంధించిన విధానపరమైన అంశాల పరిశీలనలో భాగస్వామ్యం కావడం ద్వారా ఎంపీ అర్వింద్ ధర్మపురి దేశ అభివృద్ధికి సంబంధించిన చర్చల్లో తన వంతు పాత్ర పోషిస్తున్నారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన విధానాల రూపకల్పనలో పారదర్శకత, జవాబుదారీతనం, సమర్థవంతమైన అమలు అత్యంత కీలకమని ఎంపీ అర్వింద్ ధర్మపురి పేర్కొన్నారు. పార్లమెంటరీ కమిటీ సమావేశాల్లో పాల్గొని, దేశ అభివృద్ధికి దోహదపడే విధానపరమైన చర్చల్లో భాగస్వామ్యం కావడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.

## కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**గౌరీమాతకు పూజలు నిర్వహించిన కలెక్టర్**





నిజామాబాద్, అక్టోబర్ 14 : బతుకమ్మ పండుగను పురస్కరించుకుని బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో టీఎన్జీఓ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ ఉత్సవంలో భాగస్వాములయ్యారు.కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ భుజంగరావు తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని గౌరీమాతకు, రంగురంగుల పూలతో ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేసిన బతుకమ్మలకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను చాటాయి. బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు, యువతులు, మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆటలాడుతూ ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. దాండియా, కోలాటాలతో బతుకమ్మ సంబురానికి వన్నె చేకూర్చారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సందడి వాతావరణం నెలకొంది. కార్యాలయ పనివేళలు ముగిసినప్పటికీ ఉద్యోగినులు ఎవరూ ఇళ్లకు వెళ్లకుండా ఎంతో హుషారుగా ఈ ఉత్సవంలో పాల్గొని బతుకమ్మ వేడుక ఔన్నత్యాన్ని చాటారు. ఉత్తమ అలంకరణతో కూడిన బతుకమ్మలను ఎంపిక చేసి, బహుమతులు అందజేశారు. ఈ ఉత్సవాల్లో టీఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షుడు సుమన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం. ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అర్హులైన వారి ఓటు తొలగిస్తే సహించేది లేదు

**మైనంపల్లి హనుమంత రావు, మాజీ ఎమ్మెల్యే**




మల్కాజిగిరి, అక్టోబర్ 14, : అర్హులైన ఓటర్ల ఓటు తొలగిస్తే సహించేది లేదని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మల్కాజిగిరిలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మల్కాజిగిరి చౌరస్తా నుంచి ఆనంద్‌బాగ్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మైనంపల్లి హనుమంత రావు మాట్లాడుతూ,

***సర్ పేరిట తొలగించిన అర్హులైన వారందరికి ఓటు***

హక్కు దక్కే వరకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపా రు. అర్హులైన ఓటర్లను జాబితా నుంచి తొలగించి, వారి హక్కులను కాలరా యడం ప్రజాస్వా మ్యానికి విరుద్ధమని ఆయన ఆగ్ర హం వ్యక్తం చేశారు. తొల గింపునకు గురైన అర్హులైన ఓటర్ల హక్కులను కాపాడా లని, వారి నుంచి ఎలాంటి పనులు, వసూళ్లు చేపట్ట కూడదని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి తమ నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్రనాథ్,ఏకే మురు గేష్, మల్కాజిగిరి ఇంచార్జీ లక్ష్మీకాంత్ రెడ్డి, వెంకటేష్ యాదవ్,గుండా నిరంజన్, జివిన్వి సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, రాందాస్ సంతోష్ ముది రాజ్, రామచందర్, బాబు, సత్యనారాయణ, జీడి సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, సత్యమూర్తి, వైనాల ప్రవీణ్, పిట్టల నాగరాజు, రాఘవన్, లక్ష్మీ,ఎస్ ఆర్ ప్రసాద్, రామచందర్,ఫరీద్, సయ్యద్ మబ్బు,ఆశా, సుమలత యాదవ్, కనకలక్ష్మి శారద, పుష్ప లత, బ్రహ్మయ్య, పీవి సత్యనారాయణ,ఉపేందర్ రెడ్డి, రామక్రిష్ణ వెంకన్న సిరిగిరీ రాజు కన్నా,సందీప్ గౌడ్, ఇస్తారి,చుంకు శ్రీనివాస్, షకీల్ తదితరులు పాల్గొన్నారు




Printed and Published by RAMANI WEB OFFSET PRINTERS, Published at 8-81/11/1, AUTONAGAR,village:BOMMAKAL, mandal& District:KARIMNAGAR-505001, RNI No. TEL-TEL/2010/31853, Editor: Eldi Ravinder, 9-10/7, KRISHN NAGAR,village:BOMMAKAL, mandal& District:KARIMNAGAR-505001telugurekha1984@gmail.com, 9963197573.